వెలుగుల పండుగకు వేళాయే..

దీపావళికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముస్తాబు

- ఉదయం మంగళహారతులు
- సాయంత్రం ధనలక్ష్మి పూజలు
- రేపు శ్రీగౌరీ కేదారీశ్వర వ్రతాలు
- పూజా సామానులు, పూల అమ్మకాలతో సందడే సందడి





హనుమకొండలో పూలను కొనుగోలు చేస్తున్న మహిళలు

హనుమకొండ కల్చరల్/వరంగల్ కల్చరల్/జనగామ కల్చరల్, మహబూబాబాద్/ములుగు/భూపాలపల్లి టౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) :చీకటి వెలుగుల రంగేళి.. జీవితమే ఒక దీపావళి.. అన్నట్లుగా.. నరకాసురుడిని వధించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన సత్యభామ శౌర్యం.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ప్రతీ ఏటా ఆశ్వయుజ మాసంలో అమావాస్య రోజున జరుపుకునే దీపావళి పర్వాన్ని గురువారం జరుపుకునేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలంతా సమయాత్తమయ్యారు. తెల్లవారుజామునే లేసి అభ్యంగన స్నానాలు ఆచరించి ప్రతీ ఇంటా గురువారం తెల్లవారుజామునే మంగళహారతులను అందుకొని ఇష్టదైవాన్ని పూజించుకోవడం ఆచారంగా వస్తోంది. ప్రతీ ఇంటా మామిడి తోరణాలతో, బంతిపూల దండలతో సర్వాంగ సుందరంగా అలంకరింప చేసుకున్నారు. రాత్రివేళల్లో బాణా సంచా కాల్చేందుకు ఆబాల గోపాలం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా శుక్రవారం ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు మంగళహారతులు నిర్వహిస్తారు. ఆడబిడ్డలతో హారతులు తీసుకుంటారు. సాయంత్రం శ్రీధనలక్ష్మీ అమ్మవారి పూజలను నిర్వహిస్తారు. దీపావళి సందర్భంగా పూలు, పండ్లు, మిఠాయిల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. పండుగ పర్వదినం సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. ఈసారి గురువారమే మంగళహారతులతోపాటు అమావాస్య స్వాతినక్షత్రం ఉన్నందున రాత్రి మహాలక్ష్మి వ్రతాలను ఆచరించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

చెడుపై మంచి సాధించిన విజయం

శ్రీకృష్ణుడు సత్యభామ సమేతంగా వెళ్లి నరకాసురుడిని సంహరించిన నేపథ్యంలో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పర్వం ఆనందోత్సవాలతో జరుపుకోవడం ఒక ఆచారం, కాగా, శ్రీరామచంద్రుడు రావణుడిని సంహరించాక సీతాసమేతుడై రాజ్యాభిశక్తుడై అయోధ్య నగరానికి తరలివచ్చిన వేళ ఇదే స్వాతినక్షత్రం దీపావళి రోజు కావడంతో ప్రతీ ఇంటా ఆ రఘురాముడిని ప్రార్థిస్తూ ఉల్లాసంగా ఈపర్వాన్ని జరుపుకోవడం సంప్రదాయం. కుటుంబ సమేతంగా ప్రతీ ఒక్కరు ఐక్యమై ఆచరించుకునే హిందూ సంస్కృతిలోని ముఖ్యమైన పర్వాల్లో ఈ పర్వానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా భక్తి శ్రద్ధలతో శ్రీకేదారేశ్వర వ్రతాలను ఆచరించుకోవడం ఈ పర్వానికే చెల్లింది. ఈ సందర్భంగా బుధవారం రాత్రి హనుమకొండ చౌరస్తాతో పాటు ఇతర ముఖ్య కూడళ్లల్లో దీపావళి పర్వ సామాగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులతో కిటకిటలాడుతూ కనిపించింది. అమావాస్య రోజు చీకట్లను పారదోలి ఇంటింటా లక్ష్మీ దీపాలను నువ్వుల నూనెతో వెలిగించి పౌర్ణమి వెలుగులను సృష్టింప చేయడమే ఈ పర్వం ప్రత్యేకత.

నేడు దత్త క్షేత్రంలో మహాలక్ష్మికి ధనలక్ష్మి పూజ

దీపావళి పర్వదినం సందర్భంగా ములుగురోడ్‌లోని శ్రీగణపతి సచ్చిదానంద వర దత్తక్షేత్రంలో గురువారం సాయంత్రం శ్రీమహాలక్ష్మి అమ్మవారికి ధనలక్ష్మి పూజ, కొత్త నాణెములతో ధనార్చన, విశేష కుంకుమ పూజ, పారాయణాలు, భజనలు, మహా మంగళహారతులు, కాగడ హారతులు నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు మహా ప్రసాదం అందిస్తారని శ్రీదత్తక్షేత్రం ట్రస్టు సభ్యులు వైపీ వామన్‌రావు తెలిపారు.



రేపు వ్రతాలు

స్వాతినక్షత్రం అమావాస్య సందర్భంగా శ్రీగౌరీ కేదారీశ్వరస్వామి వ్రతాలను శుక్రవారం ఇంటింటా లక్ష్మీ నోములను ఆచరించుకోవడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పడిపోయిన నోములు, కొత్త నోములు, ప్రతీ ఏడాది ఆచరించుకునే నోములను ఈ సంవత్సరం నిర్వహించుకోవచ్చని పండితులు చెప్పారు. దీపావళి నోముల సందర్భంగా తమ గృహాలకు సున్నాలు, కలర్లు వేసుకొని దీపావళి నోములను ఆచరించడానికి సిద్ధం చేస్తున్నారు.

పూజా సామగ్రి

శ్రీకేదారీశ్వర వ్రతానికి మామిడాకులు, బంతి పూల మాలలు, మర్రి కట్టెలు, మర్రి ఆకులు, మర్రి ఊడలు, వాగు ఇసుక, వరి గొలుసులు, మర్రి పండ్లు, కొత్త చాట, కొత్తకుండ కలశం కోసం, పసుపు, కుంకుమ, అక్షింతలు, ఊదులోబాన్, జామపండ్లు, సీతాఫలాలు, కొత్తకుడుకలు, కర్జూరపండ్లు, పోకలు, బెల్లం బూరెలు, అరిశలు, కొబ్బరి కాయలు, అగర్‌వొత్తులు, కర్పూరం బిల్లలు, నువ్వుల నూనె, అత్తిపత్తిదారం, మంగళ తోరణాలు, బెల్లం పాయసం పూజలకు అవసరమవుతాయి. నోముల సందర్భంగా వ్రత కల్పాన్ని చదువుతారు. మరునాడు నోములను ఎత్తుకొని నైవేద్యాలను స్వీకరించి అత్తిపత్తిదారాన్ని రక్షగా కట్టుకుంటారు.



వరంగల్ ఉర్సు గుట్ట మైదానంలో దహనమవుతున్న నరకాసుర ప్రతిమ

కళ్లు చెదిరేలా..

ఘనంగా నరకాసురుడి ప్రతిమ దహనం

- ఉర్సు గుట్ట వద్ద ఉత్సాహంగా వేడుకలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- అలరించిన ప్రత్యేక బాణసంచా విన్యాసాలు

కరీమాబాద్, అక్టోబరు30, (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట కుడా మైదానంలో బుధవారం నరకాసుర వధ కన్నుల పండువగా సాగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఆద్యంతం వైభవంగా కొనసాగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకుడు భద్రకాళి శేషు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాల ని, పండుగల విశిష్టతను తెలిపే కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయ మని అన్నారు. సనాతన ధర్మం అనేది విశ్వమానవ సౌభ్రాతృత్వానికి బాటలు వేస్తుందని, భగవంతుడు ధర్మాన్ని రక్షించేందుకు అవతరిస్తాడని అన్నారు. మన లోని దుర్గుణాలను త్యజించినప్పుడే మన జీవితంలో నిజమైన వెలుగు వస్తుంద ని, ఆనాడు నరకాసురుడు సృష్టించిన అల్లకల్లోలాన్ని శ్రీకృష్ణుడు సత్యభామతో కలసి రాక్షస సంహారం చేయడంతో ప్రజలు సంతోషంతో దీపావళి పర్వదినాన్ని జరుపుకున్నారని గుర్తు చేశారు. సనాతన ధర్మాన్ని కాపాడటంలో ఎన్ని అవరోధా లు అడ్డు వచ్చినా తుదకు ధర్మానిదే విజయమని అన్నారు. సనాతన ధర్మాన్ని కా పాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. స్వాతంత్రోద్యమంలో నాయకత్వం వహిం చిన గాంధీ ధర్మబద్ధమైన మార్గాన్ని ఎంచుకున్నాడని అన్నారు. ప్రజలకు సంతోషా లు కలగాలన్నా, సర్వమానవ సౌభ్రాతృత్యం లభించాలన్నా ధర్మమార్గాన్ని అనుస రించాలని అన్నారు. ప్రతీ వ్యక్తి అష్టాంగ యోగాన్ని అచరించాలని, అందులో ఉన్నటువంటి యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి వీటిని అనుసరిస్తే మనలోని బద్ధకాన్ని త్యజిస్తే లోకకల్యాణం సిద్ధిస్తుందన్నారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి రిమోట్‌తో నరకాసుర వధను ప్రారంభించారు.అంతకు ముందు వేడుకల్లో భాగంగా సాయంత్రం 6 గంటలకు శ్రీ కృష్ణ సత్యభామ వేషధారణలో కళాకారులను ఊరేగింపుగా వేదికకు తీసుకొచ్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో ఉర్సు గుట్ట మైదానం కిక్కిరిసిపోయింది. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. నరకాసుధ వధ ఘట్టం, ప్రత్యేక బాణసంచా వెలుగులు ప్రజలను విపరీతంగా ఆకట్టుకున్నాయి. వేడుకల నిర్వహణకు సహకరించిన దాతలను ముఖ్య అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ, నరకాసుర వధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి తడిసిన పత్తి



ఏనుమాముల మార్కెట్లో అకాల వర్షానికి తడిసిన పత్తి బస్తాలు

వరంగల్ వ్యవసాయం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో బుధవారం కురిసిన అకాల వర్షానికి పత్తి బస్తాలు తడిసిపోయాయి. వెంటనే స్పందించిన మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల యార్డు ఇన్‌చార్జితో మాట్లాడి పత్తి బస్తాలు తడువకుండా తాటిపత్రులను కప్పించారు. అప్పటికే కొన్ని పత్తి బస్తాలు తడిసిపోయాయి. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఖరీదుదారులు తడిసిన బస్తాల కొనుగోలు సమయంలో బస్తాకు కిలో చొప్పున తరుగు తీసివేసి కొనుగోలు చేశారు. పత్తి మార్కెట్లో గరిష్ఠ ధర క్వింటాకు రూ. 6960లు పలుకగా కనిష్ఠ ధర రూ.5000 పలికింది.

పిడుగుపాటుతో యువ రైతు మృతి

- తల్లికి తీవ్ర గాయాలు
- కాల్‌నాయక్‌తండాలో విషాదం





నాగరాజు మృత దేహంపై పడి రోదిస్తున్న బంధువులు

చెన్నారావుపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పత్తి చేనులో పత్తి ఏరేందుకు కూలీకి వెళ్లిన ఓ యువ రైతు పిడుగుపాటుకు మృతిచెందాడు. ఆమె పక్కన నడుస్తున్న తల్లికి తీవ్రగాయాలయ్యాయి. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కాల్‌నాయక్ తండాలో బుధవారం మధ్యాహ్నం ఈ విషాదం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. కాల్‌నాయక్ తండాకు చెందిన రైతు కొర్ర నాగరాజు (28) తనకున్న ఎకరంన్నర చెలుకతో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. బుధవారం తన చెలుక వద్ద పనిలేకపోవటంతో బానోతు నర్సింహ అనే రైతుకు పత్తి చేనులో పత్తి తీయడానికి కూ లీ పనులకు వెళ్లాడు. 20మంది కూలీలు పత్తి తీసే పనులు చేస్తుండగా మధ్యాహ్న సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం వచ్చింది. ఈ క్రమంలో కూలీలందరూ వర్షంలో ఇంటికి వస్తున్న క్రమంలో కొర్ర నాగరాజు వద్ద పిడుగు పడడంతో కిందపడిపోయాడు. పక్కనే వస్తున్న నాగరాజు తల్లి షాంకీ చేయికి తీవ్ర గాయాలయ్యాయి. కొంచెం దూరంలో ఉన్న కూలీలు వారి వద్దకు చేరుకొని నాగరాజును నర్సంపేట ఆస్పత్రికి తరలించగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కాగా, మృతుడికి భార్య విజయ, ఇద్దరు కుమారులు ఉన్నారు. యువ రైతు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మూగజీవాలపై పిడుగు

కురవి(ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మోద్గులగూడెం శివారు జుజుర్‌తండాలో పిడుగుపాటుకు రెండు దుక్కిటెద్దులు మృతి చెందాయి. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంలో పిడుగు పడడంతో పత్తిచేనులో ఉన్న హేమసుందర్‌కు చెందిన దుక్కిటెద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. పొద్దంతా ఏరిన పత్తిని రైతు దంపతులు ఇంటికి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతుండగా భారీ శబ్దంతో పిడుగుపడి ఎద్దులు మృతి చెందాయి. కొద్దిదూరంలోనే ఉన్న రైతు దంపతులు ప్రాణాలతో బయటపడ్డారు. అదే విధంగా కురవి మండలం మొగిలిచర్లలో పిడుగు పడడంతో చేనులో మేత మేస్తున్న ఇరుకులపాటి నర్సయ్యకు చెందిన పాడిగేదే అక్కడికక్కడే మృతి చెందింది.

పత్తిపాక రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలి

● ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



మహబూబాబాద్‌లో పత్తిపాక రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పత్తిపాక రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. పట్టణంలో నత్తనడకన నడుస్తున్న పత్తిపాక రోడ్డును బుధవారం సందర్శించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిపాక రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆ రోడ్డును తవ్వి వదిలేయడంతో ఆ ప్రాంత ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దానిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం మునిసిపల్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే సమీక్షా సమావేశానికి హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పోను కలిసి సమస్యను వివరించారు. పత్తిపాక రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన అదనపు కలెక్టర్ తాను రోడ్డును సందర్శించి పనులను పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న, కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రవీణ్, కౌన్సిలర్లు గుండా రాజశేఖర్, ఎడ్ల వేణు, మార్నేని రఘు, మంగలంపల్లి కన్న, జెరిపోతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు పక్కాగా నమోదు చేయాలి

రఘునాథపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులు పక్కాగా నమోదు చేయాలని ఎంఈవో శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ అల్ఫోన్సెస్, సెయింట్ మేరీ ప్రైవేటు పాఠశాలలతో పాటు మండలంలోని వెల్ది మోడల్ స్కూల్, సరస్వతి శిశుమందిర్, జాఫరగూడెం, ఖిలాషాపూర్ పాఠశాలలను ఎంఈవో శ్రీకాంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో యూడైస్ ప్లస్, అపార్ ద్వారా విద్యార్థుల వివరాలు, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. అపార్ ద్వారా విద్యార్థులకు 12 అంకెలు గల గుర్తింపు నెంబర్ వస్తుందని, దీని ద్వారా విద్యార్థుల పూర్తి స్థాయి విద్యాభ్యాసం కొనసాగించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఎస్ సమ్మయ్య, సీఆర్‌పీ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్



పోలీసుల కిట్లను తనిఖీ చేస్తున్న డీసీపీ రాజమహేంద్ర నాయక్

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పోలీసు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. బుధవారం ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించగా సీఐ జి.వేణు పుష్పగుచ్ఛం అందించి గౌరవ వందనం చేశారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది కిట్‌బాక్స్‌లను పరిశీలించారు. కిట్ బాక్స్‌లో ఉన్న పరికరాల గురించి సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం పలువురు పీసీలను కిట్ బాక్స్‌లో పరికరాలను కూర్పు చేయాలని సూచించగా కొందరు తడబడడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ కానిస్టేబుల్ సర్వీసు బుక్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతీ కానిస్టేబుల్ విధిగా అన్ని రకాల నిబంధనలు పాటించాలన్నారు. లాఠీలు ఉన్నప్పటికి సిబ్బంది ఎందుకు బయటకు తీసుకెళ్లడం లేదని ప్రశ్నించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డు గదులను, ఎస్సై, సీఐల చాంబర్‌లను, కంప్యూటర్ గది, సెల్‌లను, వివిధ కేసుల్లో పట్టుకున్న బైక్‌లను, వాహనాలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారుడి పట్ల మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకోవాలన్నారు. పెట్రోలింగ్ చేసే సిబ్బంది విధులను మొక్కుబడిగా కాకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, తద్వారా దొంగలు సంచరించడానికి భయపడుతారని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ భీమాశర్మ, ఎస్సైలు వినయ్‌కుమార్, రమేష్ సిబ్బంది జి.కుమార్, శ్రీనివాస్, నరేష్, రాఘవేందర్, మల్లేశం, రజాక్, మగ్దుం తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలు ఉద్యమించాలి

తాడ్వాయి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలు స్వయంపాలన, హక్కుల కోసం ఉద్యమించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ) నాయకులు పిలుపునిచ్చారు. ఆదివాసీ పోరాట యోధుడు కుమరంభీం 84వ వర్ధంతిని పురస్కరించుకుని నాయకులు డోలువాయిద్యాల నడుమ మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కుమరంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఏజెన్సీలోని ఆదివాసీ నిరుద్యోగ యువత అభివృద్ధి చెందాలంటే ఐటీడీఏను బలోపేతం చేస్తూ 29శాఖల్లో నూరుశాతం రిజర్వేషన్ అమలుకు ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం అమలుతోపాటు స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డిసెంబరు 9న మేడారంలో ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆదివాసీలతో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పొడెం బాబు, రేగ నరేంద్రకుమార్, పులిసె బాలకృష్ణ, కొప్పుల రవి, కొర్నిబెల్లి గణేష్, సిద్ధబోయిన స్వామి, ఇరుప సునీల్, మోకాళ్ల వెంకటేష్, రేగ కళ్యాణి, కల్తి సుగుణ, కోరగట్ల లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు

ఐలాపూర్‌లో వర్ధంతి సభ

కన్నాయిగూడెం : కుమరంభీం వర్ధంతిని సభను మండలంలోని ఐలాపూర్‌లో ఆదివాసీలు నిర్వహించారు. కుమరంభీం చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు , మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, ఆలం నగేష్ వెంకటేశ్, కోడె సుధాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై డీలర్లు అవగాహన కలిగి ఉండాలి

● దేశి శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తేజోవతి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి తేజోవతి

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయంపై డీలర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అధికారి సి.హెచ్.తేజోవతి అన్నారు. ములుగులోని రైతువేదికలో బుధ వారం దేశి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా తేజోవతి మాట్లాడుతూ జిల్లాలోని 80మంది డీలర్లకు 40వారాలపాటు శిక్షణ ఉంటుందని, దేశి శిక్షణ పొందిన డీలర్లు తమ వద్దకు వచ్చిన రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనా లు, పురుగు మందులు సరఫరా చేయాలన్నారు. రైతులకు పంటలపై అవగా హన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి, ములుగు ఏడీఏ సురేష్‌కుమార్, ఏటూరునాగారం ఏడీఏ చేరాలు, దేశి ఫెసి లిటేటర్ బి.స్వామి, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

అకాల వర్షంతో తడిసిన ధాన్యం

జనగామ రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జనగామ పట్టణంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం తడిసి ముద్దయింది. మార్కెట్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పలు ప్రాంతాల నుంచి రైతులు ధాన్యం అమ్మకానికి తెచ్చారు. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా అకాల వర్షం పడడంతో ఆరబోసిన ధాన్యం తడిసింది. రైతు సంఘం నాయకులు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తే నష్టపోకుండా రైతులను ఆదుకోవచ్చన్నారు.



వర్షానికి మార్కెట్‌లో తడిసిన ధాన్యం రాసులు

పీఆర్టీయూ ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న వ్యవస్థాపకులు హర్షవర్ధన్‌రెడ్డి

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ములుగులోని జిల్లాపరిషత్ కాన్ఫరెన్స్‌హాల్‌లో పీఆర్టీయూ ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా పీఆర్టీయూ వ్యవస్థాపకుడు హర్షవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నూతన ఉపాధ్యాయ నియామకాలు పారదర్శకంగా జరిగాయని అన్నారు. ఉపాధ్యాయులు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు కదలాలని అన్నారు. అనంతరం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా కొయ్యడ సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోరిక రామన్ననాయక్, ఆర్థిక కార్యదర్శిగా ఇర్సవడ్ల జగన్‌కుమార్, గౌరవ అధ్యక్షుడిగా జనగాం బాబూరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంకిడి రవి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా రౌతు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

బచ్చన్నపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): త్వరలో చేపట్టబోయే ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి రామారావు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏ, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు శిక్షణ ఇచ్చారు. ప్రతీ ఇంటికి వెళ్లి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేను చేయాలన్నారు. ఇందుకు అవసరమైన ఫార్మాట్‌ను వివరించారు. ప్రత్యేక శిక్షణ పొందిన వారితో సమావేశంలో పాల్గొన్న వారికి శిక్షణ ఇప్పించారు. సమావేశంలో ఎంపీడీవో మల్లికార్జున్, ఎంఈవో వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఏవో రామారావు నాయక్

5న నర్సింహులు విగ్రహావిష్కరణ



పాలకుర్తిలో కరపత్రం ఆవిష్కరిస్తున్న బాధ్యులు

పాలకుర్తి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో నవంబరు 5న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానికంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు మాచెర్ల సారయ్య, ఉపాధ్యక్షుడు పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబరు 5న నర్సింహులు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ ఆలిండియా కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, చెరిపల్లి సీతారాములు, మాజీ మంత్రి దయాకర్‌రావు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహులు కుమార్తె చింతకింది అరుణ, కూరపాటి సుదర్శన్, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మీనారాయణ, దేవసాని కృపాకర్, మార్కండేయ, పెనుగొండ రమేష్, కాటబత్తిని రమేష్ పాల్గొన్నారు.


పిల్లలతో పని చేయిస్తే చర్యలు

● సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్

జనగామ కల్చరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పిల్లలతో పని చేయిస్తే చర్యలు తప్పవని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. బుధవారం జనగామ బస్టాండ్ చిన్న గేటు వద్ద బాలురు పని చేస్తున్నారన్న పక్కా సమాచారంతో సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, లేబర్ అధికారులు తనిఖీ చేసి బాలకార్మికులను పట్టుకొని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మరోసారి పిల్లలను పనికి పంపిస్తే చర్యలు తప్పవని తల్లిదండ్రులను హెచ్చరించారు. పిల్లలను బడికి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో కె.రాము, సీడబ్ల్యూసీ ఉప్పలయ్య, లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, డీసీపీవో రవికాంత్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వీఆర్ఏ మృతి

● మరో ఇద్దరికి గాయాలు
● జనగామ-సూర్యాపేట రహదారి చింతబావితండా వద్ద ఘటన



మల్లేష్ (ఫైల్)

దేవరుప్పుల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జనగామ-సూర్యాపేట రహదారిలోని చింతబావితండా వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయాలపాలయ్యారు. దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన ప్రకారం... మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన వీఆర్ఏలు పందినమైన మల్లేష్(45), పేరపు రామకృష్ణ, కామారెడ్డిగూడెంకు చెందిన టీసేవ నిర్వాహకుడు దొపాటి అనిల్ కలిసి ద్విచక్ర వాహనంపై జనగామకు డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్‌రెడ్డి అంత్యక్రియలకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో దేవరుప్పులకు వస్తుండగా చింతబావితండా వద్దకు చేరుకోగానే సూర్యాపేట వైపు నుంచి ఎదురుగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీఆర్ఏ మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో వీఆర్ఏ రామకృష్ణ, టీసేవ నిర్వాహకుడు అనిల్‌కు గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి వచ్చి గాయపడిన ఇద్దరితో పాటు మల్లేష్ మృతదేహాన్ని జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్‌కుమార్ వెల్లడించారు.

అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా..

దేవరుప్పుల డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్‌రెడ్డి అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఆయన అంత్యక్రియల కోసం జనగామకు వెళ్లిన మాదాపురం గ్రామ వీఆర్ఏ మల్లేష్(45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. విషయం తెలియగానే మల్లేష్, రామకృష్ణ కుటుంబీకులు, గ్రామస్థులు జనగామ ఏరియా ఆస్పత్రికి తరలివెళ్లారు. మల్లేష్ మృతదేహాన్ని చూసి బోరున విలపించారు.

క్రైం కార్నర్

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



వెంకటేశ్వర్లు (ఫైల్)

తొర్రూరు రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : అప్పుల బాధతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మహ బూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని పోలేపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరా లు ఇలా ఉన్నాయి. పోలేపల్లి గ్రామానికి చెందిన పందుల వెంకటేశ్వర్లు (50) తనకు ఉన్న రెండుఎకరాల భూమిలో వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. భూమి కి నీటిసౌకర్యం లేకపోవడంతో ఇప్పటికే నాలు గు బోర్లు వేసినా నీరురాక పోవడం, దానికి తోడు కొనుగోలు చేసిన గొర్రెలు వ్యాధిసోకి మృతి చెందాయి. దీంతో రూ.9లక్షల 60వేలు అప్పు కావడంతో పాటు వాటికి వడ్డీలు పెరిగాయి. ఈ అప్పులను ఎలా తీర్చాలని మనో వేదనకు గురై మంగళవారం రాత్రి ఇంటో పురుగులమందు తాగి ఆత్మహత్యాయ త్నం చేశాడు. వెంటనే వెంకటేశ్వర్లును చికిత్స కోసం కుటుంబసభ్యులు వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందు తూ మృతి చెందాడు. మృతుడికి భార్య ఎల్లమ్మ, కుమారులు వినోద్, విజయ్ ఉన్నారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.ఉపేందర్ తెలిపారు.

స్వీటు దుకాణంపై కేసు నమోదు

● కాలపరిమితి దాటిన జ్యూస్‌లను అమ్ముతున్న యాజమాని



మానుకోటలోని మిఠాయిపొట్లం స్వీటు షాపులో దాడులు చేస్తున్న దృశ్యం

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్‌లోని పలు స్వీటు దుకాణాలపై జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. మిఠాయిపొట్లం స్వీటు దుకాణంలో ఉన్న కాలపరిమితి ముగిసిన సీతాఫల్ జ్యూస్, ఇతర డ్రైఫ్రూట్స్, ఇతర ఫుడ్ ఐటమ్‌లను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ దాడుల్లో దొరికాయి. వీటి విలువ దాదాపు రూ.20 వేలు ఉంటుంది. పూర్తి నివేదికను జిల్లా జాయింట్ కలెక్టర్‌కు గురువారం అందించనున్నట్లు, దానిపై జరిమానాలు విధించనున్నట్లు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి తెలిపారు. గత మూడ్రోజుల క్రితం ఓ వినియోగదారుడు జ్యూస్ తీసుకుని ఇంటికి వెళ్లగా ఆ జ్యూస్ తాగిన పిల్లలు అస్వస్థతకు గురికావడంతో ఆ వినియోగదారులు ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఈ దాడులు నిర్వహించారు. అలాగే నారాయణ స్వీట్ హౌజ్‌లో సైతం దాడులు నిర్వహించారు. పలు స్వీటు రకాల శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించనున్నట్లు ఆయన తెలిపారు.

22 కిలోల గంజాయి పట్టివేత

● ఒడిషా రాష్ట్రానికి చెందిన వ్యక్తి అరెస్టు



పాలకుర్తిలో గంజాయితో పట్టుబడిన నిందితుడి అరెస్టు చూపుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

పాలకుర్తి, అక్టోబరు 30 ఆంధ్రజ్యోతి): భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన ఓ యువకుడిని పాలకుర్తి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పవన్‌కుమార్‌తో కలిసి సీఐ మహేందర్‌రెడ్డి మీడియాకు వివరాలను వెల్లడించారు. ఒడిషా రాష్ట్రానికి చెందిన సురేష్ పైడా అనే యువకుడు జల్సాలకు అలవాటుపడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంకు చెందిన సోడా రవి వద్ద 22 కిలోల గంజాయిని కొనుగోలు చేశాడు. పాలిథిన్ కవర్‌లో వేసుకొని హైదరాబాద్‌కు పాలకుర్తి మీదుగా మోటార్ సైకిల్‌పై వెళుతున్నాడు. కస్తూర్బా గాంధీ పాఠశాల సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో అతడు తప్పించుకునే ప్రయత్నం చేయగా పట్టుకుని తనిఖీ చేసినట్లు చెప్పారు. 10 ప్యాకెట్లలో 22 కిలోల గంజాయి లభించింది. సురేష్ పైడాను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా హైదరాబాద్‌లో అమ్మేందుకు తీసుకెళుతున్నట్లు చెప్పాడన్నారు. గత కొన్ని నెలల నుంచి ఈ దందా చేస్తున్నట్లు విచారణలో తేలిందని సీఐ మహేందర్‌రెడ్డి వివరించారు. మోటార్ సైకిల్‌తో పాటు గంజాయిని స్వాధీనం చేసుకుని అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. కాగా, గంజాయి విలువ రూ.5 లక్షలకు పైగా ఉంటుందని పేర్కొన్నారు.



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జయశంకర్ భూపాలపల్లి
గురువారం 31 అక్టోబరు 2024





ధాన్యం తనిఖీ కేంద్రం పరిశీలన



చెరుకూరు వద్ద ధాన్యం తనిఖీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పౌర సరఫరాల శాఖ మేనేజరు

వాజేడు, అక్టోబరు 30: మండలంలోని 163వ జాతీయ రహదారి చెరుకూరు వద్ద ఏర్పాటు చేసిన సరిహద్దు ధాన్యం తనిఖీ కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజరు

మిగతా 8వ పేజీలో...



క్రైం కార్నర్

పోక్సో కేసులో ఇద్దరి రిమాండ్

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులో ఇద్దరిని భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహదేవపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (17) భూపాలపల్లిలోని ఓ హాస్టల్‌లో చదువుతోంది. సెలవులకు ఇంటికి వచ్చిన ఆమె ఈనెల 7న హాస్టల్‌కు తిరిగి వెళ్లేందుకు బయల్దేరింది. ఈ క్రమంలో లింగి రాజశేఖర్ అనే యువకుడు ఆమెను ప్రేమ పేరుతో సత్రాలు, దేవాలయాలు తిప్పాడు. అతడికి మడప బాపు అనే వ్యక్తి సహకరించాడు. బాలిక హాస్టల్‌కు చేరుకోకపోవడంతో ఇంటి వద్దే ఉందని భావించిన సిబ్బంది ఈనెల 11న ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేశారు. తమ కూతురు హాస్టల్‌కు చేరుకోలేదని భయాందోళనకు గురైన తల్లిదండ్రులు అదే రోజు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆ బాలికతోపాటు ఆమెను తీసుకెళ్లిన యువకుడు మహదేవపూర్ బస్టాండ్ సమీపంలో పోలీసుల కంటపడ్డారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. తాను ఆ బాలికను ప్రేమిస్తున్నానని, తన మిత్రుడు బాపు సహకారంతో ఆమెను వెంట తీసు కెళ్లానని పోలీసులకు రాజశేఖర్ తెలిపాడు. దీంతో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

లైంగికదాడి.. ఆర్మీ జవాన్ అరెస్టు

మొగుళ్లపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగిక దాడి చేసిన కేసులో ఆర్మీ జవాన్‌ను భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన నేర్పటి రణధీర్ ఇండియన్ ఆర్మీలో జవాన్‌గా జమ్మూకశ్మీర్‌లో పని చేస్తున్నాడు. ఈక్రమంలో చిట్యాల మండలానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. స్వగ్రామానికి వచ్చినప్పుడల్లా ఆ యువతిని కలిసేవాడు. మూడేళ్ల కాలంలో పలువుమార్లు ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో రణధీర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చెప్పారు.

కోడిపందాల నిర్వాహకులపై కేసు నమోదు

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాపల్లికోట శివారు ప్రాం తంలో కోడిపందాలు నిర్వహిస్తున్న నలుగు రిపై కేసు నమోదు చేసినట్లు మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ బుధవారం తెలిపారు. గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారంతో దాడులు చేశామన్నారు. తమను గుర్తించిన నిర్వాహకులు పారిపోయేందుకు యత్నించగా ఒకరు పట్టుపడ్డారని తెలిపారు. ఆవ్యక్తితో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.2510తో పాటు రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సమగ్ర సర్వేకు సన్నద్ధం

- ఎన్యుమరేటర్లకు శిక్షణ
- అవగాహన కల్పించిన అధికారులు
- మండలాల వారీగా సమావేశాలు
- రెండు విడతలుగా ప్రక్రియ ఉంటుందని వెల్లడి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ఇందులో భాగంగా భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు మండలాల వారీగా బుధవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. రెండు విడతలుగా జరిగే ఈ సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించారు. నవంబరు 1 నుంచి 3 వరకు మొదటి విడతలో జరిగే సర్వేలో ఎన్యుమరేటర్ బ్లాక్‌లో ఉండే ఇళ్ల జాబితాను తయారు చేయాల్సి ఉంటుందని చెప్పారు. రెండో విడతలో 6 నుంచి 18 వరకు వాస్తవ కుటుంబ సర్వే చేపట్టడం ద్వారా ఆయా మండలాల్లోని అన్ని కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులాలకు సంబంధించిన సమాచారం సేకరించి, కంప్యూటీకరించాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాలల నోడల్ అధికారులు, ఎంపీడీవో, తహసీల్దార్లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఐకేపీ వీవోఏలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

– న్యూస్‌నెట్‌వర్క్ (ఆంధ్రజ్యోతి)

వివరాలు 8వ పేజీలో...


కాటారంలో ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి సంజీవరావు

ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ సమర్థ పాత్ర

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి


భూపాలపల్లిలో కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంక టరమణారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

భూపాలపల్లి కృష్ణకాలనీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ సమర్థ పాత్ర పోషిస్తోందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపే విద్యుత్ భారాన్ని ఆపడంలో బీఆర్ఎస్ కీలకంగా వ్యవహరించిందన్నారు. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు భూపాలపల్లిలోని అంబేద్కర్ కూడలిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ఆపడంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తాము సఫలమయ్యామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పదేళ్లలో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ప్రజలపై పెనుభారం మోపే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. భూపాలపల్లిలో పేద ప్రజలకు కేటాయించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను వెంటనే వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు తిరుపతమ్మ, జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, ముఖ్య నాయకులు సెగ్గం సిద్ధు, మేకల సంపత్‌యాదవ్, కొత్త హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలి

గ్రామసభలో పెసా జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్

గోవిందరావుపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): గిరివికాస బోర్లు, చెక్‌డ్యాంలు ఏర్పాటుచేసి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అన్నారు. మండలంలోని ముత్తాపురం గ్రామంలో పెసా గ్రామసభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పెసా గ్రామ సభలకు కేంద్ర ప్రభుత్వం విశేష అధికారాలు కల్పించిందన్నారు. అటవీ, రెవెన్యూ, అన్ని విషయాల్లోనూ గ్రామసభలకే పూర్తి అధికారాలు ఉన్నాయని అన్నారు. ఐదో షెడ్యూల్డ్ భూభాగంలో 29 ప్రభుత్వశాఖల ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం సీసీరోడ్లు, డ్రెయినేజీ, సీఎం గిరివికాసం బోర్లు వేయడం, గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు, రెవెన్యూ, ఫారెస్టు సరిహద్దుల ఏర్పాటు, ఆర్‌వోఎఫ్ఆర్ సర్వేచేసిన పట్టాలు అందించడం, అంగన్‌వాడీ భవనం, రేషన్‌షాపు ఏర్పాటు, తదితర అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామసభలో గ్రామపెద్దలు వట్టం నర్సయ్య, కల్లి సంతోష్, వంక వెంకటనారాయణ, డ్వాక్రా మహిళా అధ్యక్షురాలు వంక జానకి, న్యాయవాది మడి సాయిబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎమ్డీ.షాజియా, వ్యవసాయ అధికారి గోపాల్‌రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ అధికారి కుమారస్వామి, పెసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శి కుంజ శ్రీను, వంక నాగేంద్రబాబు, మొబిలైజర్ కల్తి రమేష్ పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న పెసా జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్





మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేందర్
- ప్రమాణ స్వీకారం చేసిన ములుగు జిల్లా నూతన కార్యవర్గం


నూతన అధ్యక్షుడు ప్రవీణ్ చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న నాగేందర్


ములుగు, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుతం రైస్‌మిల్లర్ల పరిస్థితి అయోమయంగా ఉందని, ఎన్ని ఇబ్బందులెదురైనా ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత లక్ష్యాల మేరకు బియ్యం చేరవేస్తున్నామని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్ అన్నారు. రైస్‌మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం దృష్టికి పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీనిచ్చారు. ములుగు మండలం ఇంచర్ల ఎంఆర్ గార్డెన్స్‌లో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, కార్యవర్గ సభ్యుల చేత ఆయన బుధవారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భం గా అసోసియేషన్ కొత్త కార్యవర్గానికి నాగేందర్ అభినందనలు తెలిపారు. అసోసియేషన్ శ్రేయస్సు కోసం సహాయ సహకారాలు అందిస్తానన్నారు. త్వరలోనే ప్రభుత్వంతో చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. అసోసియేషన్

మిగతా 8వ పేజీలో...

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తిరుపతి



భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి) : రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా పెరుమాండ్ల తిరుపతి ఎన్నికయ్యారు. కుందూరపల్లి మిల్లర్స్ కార్యాలయంలో మంగళవారం రాత్రి నూతన కార్యవర్గాన్ని మిల్లర్లు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుపతి, కార్యదర్శులుగా సంతోష్, రవీందర్‌రెడ్డి, గౌరవ ధ్యక్షుడిగా కోరే రమేష్, ఉపాధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి, భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం వెంకటస్వామి, సహాయ కార్యదర్శులుగా తుమ్మల రవి, కార్యనిర్వాహక కార్యదర్శిగా అభినవరావు, సలహాదారుగా సంతోష్‌ను ఎన్నుకున్నారు.



న్యూస్ రీల్

రవాణా శాఖ జిల్లా అధికారికి సన్మానం



సిరాజ్‌ను సన్మానిస్తున్న ట్రస్మా సభ్యులు

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రవాణా శాఖ జిల్లా అధికారి ఎమ్డీ.సిరాజ్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ములుగు జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సభ్యులు బుధవారం ఆయన్ను సన్మానించారు. ఈసందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పోశాల వీరమల్లు మాట్లాడుతూ సిరాజ్ సేవలు అభినందనీయమన్నారు. ఆయన శేషజీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారుడు కందాల రమేష్, కోశాధికారి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అంబటి కోటిరెడ్డి, సభ్యులు అక్కల సతీష్, హఫీజ్, ధర్మరాజు, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యవర్గం ఎన్నిక



కార్యదర్శి ఐలయ్య

వెంకటాపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సీపీఎం మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా అలువాల ఐలయ్య, సభ్యులుగా రెడ్డి సంపత్, పసుల కోటయ్య, బస్వోజు బ్రహ్మాచారి, రెడ్డి రామ స్వామి, అటికె సాంబయ్య, రాజమొగిలి, సాధు ఐలయ్య, మడకం నరేష్, అంకూస్, స్రవంతి ఎన్నికయ్యారు.

గుట్టలగంగారంలో కార్డన్‌సెర్చ్

కన్నాయిగూడెం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుపాకులగూడెం పంచాయతీ పరిధి గుట్టలగంగారంలో ఎస్సై వెంకటేశ్ నేతృత్వంలో బుధవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటినీ తనిఖీ చేసి, ఆధార్ కార్డులను పరిశీలించారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు వస్తే ఆశ్రయం కల్పించొద్దని గ్రామస్థులకు ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్సై రఘు, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ జలాల వినియోగంపై అవగాహన

భూపాలపల్లి కృష్ణకాలనీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): భూగర్భ జలశాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు, గ్రామస్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భూగర్భ జలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూగర్భ జలాలల వృద్ధికి ఇంకుడుగుంతలు, ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామస్థులు తప్పనిసరిగా ఇంకుడు గుంతలను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కైలాస సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ తిరుపతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శిరీష, లినుగోల అశోక్, బలగూరి వెన్నెల, కవిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పర్లపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

మొగుళ్లపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పర్లపల్లి గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ సునీత మాట్లాడుతూ దళితులను వ్యక్తిగతంగా దూషించినా, దాడులకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, ఆర్ఐ సురేందర్‌రెడ్డి, ఏఎస్సై ప్రకాశ్‌గౌడ్, జీపీ కార్యదర్శి దివ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకోవద్దు

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బాలలను పనిలో పెట్టుకోవద్దని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ములుగు పట్టణంలోని వస్త్రదుకాణాలు, పాత సామానుల గోదాంలు, హోటళ్లు, టీస్టాళ్ల యజమానులతో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, బడీడు పిల్లలు తారసపడితే బడిలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, డీఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ పోరిక రఘురాం తదితరులు పాల్గొన్నారు.

చెంచులకు బియ్యం పంపిణీ

రేగొండ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లిగోరి మండలంలోని చెంచుపల్లి గ్రామంలో ఎస్సై సందీప్‌కుమార్ బుధవారం బియ్యం పంపిణీ చేశారు. ఆరుగురికి 2 క్వింటాళ్ల 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మక్క, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక

టేకుమట్ల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకులు గంపల స్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడిగా కుడికాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బండారి రమేష్, ఉపాధ్యక్షుడిగా గంధం శ్రీనివాస్, శేషాల మల్లయ్య, మండల కార్యదర్శులుగా అకినపల్లి రాజు, ములుకనూరి రాజయ్య, వేములు శ్రీధర్, మహిళ కార్యదర్శిగా శ్వేత, గౌరవ అధ్యక్షుడిగా శంకర్‌రావును ఎన్నుకున్నారు.

సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ



వాజేడులో ఎన్యుమరేటర్లకు శిక్షణను ఇస్తున్న అధికారులు

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సామాజిక సర్వేలో పాల్గొననున్న ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం ములుగులోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ విజయభాస్కర్ మాట్లాడుతూ నవంబరు 1 నుంచి 3 వరకు మొదటి విడతలో జరిగే సర్వేలో ఎన్యుమరేటర్ బ్లాక్‌లో ఉండే ఇళ్ల జాబి తాను తయారు చేయాల్సి ఉంటుందన్నారు. రెండో విడతలో 6 నుంచి 18 వరకు వాస్తవ కుటుంబసర్వే చేపట్టడం ద్వారా మండలంలోని అన్ని కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులాలకు సంబంధించిన సమాచారం సేకరించి కంప్యూటీకరణ చేపట్టే ప్రక్రియ ఉండనుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ములుగు పంచాయతీ అధికారి ఎమ్డీ.రహీమొద్దీన్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ వీవోఏలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

• కాటారం (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లకు మండల కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం జరిగింది. సర్వే నోడల్ అధికారి సంజీవరావు నేతృత్వంలో సూపర్‌వైజర్లు, ఎన్యుమేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో వీరస్వామి, ఆర్ఐ వెంకన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వీణ, ఏపీఎం లవకుమార్, ఏపీవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సీసీలు, సీఏలు తదితరులు పాల్గొన్నారు.

• గోవిందరావుపేట (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి తేజోవతి మాట్లాడుతూ ఇంటింటి కుటుంబ సర్వేను మండలంలో పకడ్బందీగా నిర్వహించాలని కుటుంబ సర్వేను అంగన్‌వాడీలు, మండల సమాఖ్య ఏపీఎంలు, సీసీలు, ఆశాకార్య కర్తలు, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డి, తహసీల్దార్ సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

• వెంకటాపురం (ఆంధ్రజ్యోతి): కులగణన సర్వేపై మండల కేంద్రంలోని చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో శిక్షణ కార్య క్రమం జరిగింది. ఈసందర్భంగా మండల ప్రత్యేక అధికారి మహ మ్మద్ మాట్లాడుతూ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు, సిబ్బంది విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీవో హనుమంతరావు, ఎంఈవో సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

• మంగపేట (ఆంధ్రజ్యోతి): కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు మండలంలోని గంపోనిగూడెం రైతువేదిక భవనంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేక అధికారి తుల రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ రవీందర్, ఎంపీడీవో బి.భద్రునాయక్, ఎంపీవో కిషోర్, నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఏకేపీ ఏపీఎం అప్పారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లూర్ (ఆంధ్రజ్యోతి): కుటుంబ సామాజిక సర్వేపై ఎన్యుమరేటర్లకు కొయ్యూర్ రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం జరిగింది. మాస్టర్ ట్రైనర్ శివకృష్ణ, మండల ప్రత్యేకాధికారి అవినాష్, ఎంపీడీవో శ్యామ్ సుందర్, తహసీల్దార్ పాల్గొన్నారు.

• వాజేడు (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేపై ఎంపీడీవో కార్యాలయంలో అంగన్‌వాడీలకు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, జీపీ కార్యద ర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంఎస్‌వో సర్దార్‌సింగ్, తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, ఏపీవో సత్యేంద్ర, ఏపీఎం లక్ష్మీదుర్గ హాజరై పలు అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీలు, జీపీ కార్యద ర్శులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్వెల శోభావళి

• ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో సందడి షురూ
• టపాసుల కొనుగోలులో జనం బిజీ



భూపాలపల్లి, ములుగులో దీపావళి పూజా సామగ్రి, టపాసుల దుకాణాలు

ములుగు/భూపాలపల్లి టౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): వెలుగులు విరజిమ్మే పర్వదినం దీపావళి. గురువారం ఈ పండుగ జరగనుంది. ఇంటింటా దివ్వెలు కొలువు దీరనున్నాయి. టపాసులు సందడి చేయనున్నాయి. ఈ పండుగ జరుపుకునే విషయంలో నెలకొన్న సందిగ్ధం వేద పండితుల వివరణతో తొలగిపోయింది. దీంతో గురువారం ఈ వేడుకను జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే లక్ష్మీపూజకు ప్రత్యేకత ఉంది. ఉదయమే కుల దైవాలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత లక్ష్మీదేవిని కొలుచుకుంటారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి. వైష్ణవ, శైవ మందిరాల్లో వేకువజామునే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్తీకమాసం వ్రతాలు, శుభకార్యాలకు ప్రత్యేకం కావడంతో ప్రారంభ వేడుక దీపావళిని ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. దీపావళి పర్వదినాన నోముల వేడుక అత్యంత విశిష్టమైనది. కేదారేశ్వరస్వామి వ్రతాన్ని చేసుకుంటారు. అనాదిగా ఆచారంగా కొనసాగిస్తున్న అనేక కుటుంబాలు బంధుమిత్రులతో కలిసి ఈ వ్రతం చేసుకుంటారు. మామిడి తోరణాలు, బంతిపూల దండలు, పూజా కార్యక్రమాలతో ప్రతిఇంటా భక్తిభావం వెల్లివిరుస్తుంది. ఈ వ్రతాన్ని శుక్రవారం జరుపుకునేందుకు భక్తులు సన్నద్ధమవుతున్నారు. ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, చేపట్టిన కార్యాలు, వ్యాపారాలు విజయవంతంగా కొనసాగాలని దైవాన్ని వేడుకుంటారు. పాల పాయసం వండి పలువురికి వడ్డిస్తారు.

బాణసంచా సందడి

దీపావళి అంటేనే టపాసుల మోత. చిన్నాపెద్దా ఈ ఉత్సాహంలో పాల్గొంటారు. బాణసంచా పేల్చడం అంటే అందరికీ సరదానే. ఎప్పటిలాగే ములుగు, భూపాలపల్లి జిల్లా కేంద్రాలతోపాటు అన్ని మండల కేంద్రాల్లో దుకాణాలు వెలిశాయి. పోలీసు, అగ్నిమాపక శాఖ అనుమతులు తీసుకున్న వ్యాపారులు తాత్కాలిక షెడ్లను ఏర్పాటుచేసి విక్రయాలు జరుపుతున్నారు. గతేడాదితో పోల్చుకుంటే రేట్లు 20శాతం పెరిగాయి. దీంతో ఆశించిన స్థాయిలో గిరాకీ జరగడంలేదు. సరుకుతోపాటు వివిధ శాఖల అనుమతులు పొందే క్రమంలో ఖర్చులు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. మొత్తం బిల్లుపై 5నుంచి 10శాతం డిస్కౌంట్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు మాత్రం ఖర్చుకు ఖర్చుకు వెనకాడకుండా దీపావళిని సంబురంగా జరుపుకునేందుకు తీరొక్క టపాసులను కొనుగోలు చేస్తున్నారు.

ఉద్యోగ విరమణ సహజం

ములుగు డీఎఫ్‌వో రాహుల్ కిషన్



మాట్లాడుతున్న ములుగు డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్

మంగపేట, అక్టోబరు, 30, (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణ సహజమని ములుగు డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్ అన్నారు. ప్రతి ద్యోగికీ ఇది తప్పదన్నారు. మంగపేటలోని ఫారెస్టు కార్యాయంలో రేంజర్‌గా పనిచేసిన ఎం.డి.షకీల్ పాషా ఉద్యోగ విరమణ పొందారు. ఆయన ఆత్మీయ వీడ్కోలు సభ బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా డీఎఫ్‌వో హాజరయ్యారు. షకీల్ పాషా తన ఉద్యోగ ధర్మాన్ని సమర్థంగా పాటించి అటవీ శాఖకు మంచి పేరు తెచ్చారని కొనియాడారు. ఆయన శేష జీవితం సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రిటైర్డు పొందుతున్న షకీల్‌పాషా దంపతులను డీఎఫ్‌వో, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఎఫ్‌డీవో రమేష్, తాడ్వాయి ఎఫ్‌డీవో వజ్రారెడ్డి, మంగపేట తహసీల్దార్ రవీందర్, నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఓసీ-3 లోడర్ల రీడింగ్‌పై విచారణ

కాకతీయఖని, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): ఓపెన్‌కాస్టు-3 ప్రైవేటు కాంట్రాక్టర్ బొగ్గు లోడింగ్ కోసం నడిపిస్తున్న లోడర్ల రీడింగ్‌పై విజిలెన్స్ (ఎస్‌టీపీపీ) అధికారులు ఆరా తీస్తున్నారు. యంత్రం నడవకున్నా మీటర్ రీడింగ్ వస్తున్నట్లు సమాచారం అందుకున్న అధికారులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో కొన్ని అంశాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. లోడర్ల ఫుట్ రెస్ట్ మ్యాట్ కింద స్విచ్ ఏర్పాటు చేసి బండి స్టార్ట్ చేయకున్నా (ఇగ్నేషన్ ఆన్‌లో ఉంచితేనే) మీటర్ రీడింగ్ తిరిగేలా కాంట్రాక్టర్ ఏర్పాటు చేసినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. అలాగే టెండర్ అయి రెండు లోడర్లు తీసుకొచ్చినప్పటి నుంచి సుమారు 3 వేల పని గంటలను అధికంగా రాసి బిల్లులు తీసుకున్నట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం.

తెల్లవార్లు కొనసాగిన విచారణ

ఓసీ-3 బొగ్గు లోడర్ల విషయంపై భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి (కాకతీయ) గెస్ట్‌హౌజ్‌లో ప్రైవేటు ఆపరేటర్లను మంగళవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు విజిలెన్స్ అధికారులు విచారించిన్లు తెలిసింది. పాత, కొత్త ఆపరేటర్లను పిలిపించి ఈ తతంగం ఎప్పటి నుంచి జరుగుతోందని.. మీరు పని చేసినప్పుడు అధిక మీటర్ రీడింగ్ రాసేవారా? అని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ రెండు లోడర్లు వచ్చినప్పటి నుంచా.. గతంలో పనిచేసిన పాత లోడర్లను కూడా ఇలాగే చేశారా? అనే ప్రశ్నలు ఆపరేటర్లను అడిగినట్లు తెలుస్తోంది.

అధికారులను విచారించిన విజిలెన్స్

సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని ఓసీ-3 అధికారులను బుధవారం విజిలెన్స్ అధికారులు విచారించారు. ఎస్ఎం, ఎస్డీ లోడర్ల అధిక మీటర్ రీడింగ్ మీకు తెలియకుండా రాశారా? అని సంబంధిత అధికారులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. సూపర్‌వైజర్లను, మైనింగ్, ఈఅండ్ఎం అధికారులను ఒకరి తర్వాత ఒకరిని పిలిచి ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. బిల్స్ మంజూరు అనేది మీ అనుమతులు లేకుండానే జరిగిందా? అని ప్రశ్నించినట్లు తెలిసింది. రీడింగ్ పుస్తకాలు తెప్పించుకుని పరిశీలించినట్లు సమాచారం. పలు రకాల బిల్స్‌పై సూపర్‌వైజర్, మైనింగ్ అధికారుల సంతకం లేకుండానే బిల్స్ మంజూరైనట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

మాన్యువల్‌మీటర్లకు అనుమతులు?

ఓసీ-3లో పనిచేస్తున్న ఎస్ఎం, ఎస్డీ యంత్రాలకు లోడర్లతో వచ్చిన డిజిటల్ మీటర్లు కాకుండా మాన్యువల్ మీటర్లను ఏర్పాటు చేసుకునేందుకు సింగరేణి అధికారులు అనుమతులను ఇచ్చినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. డిజిటల్ మీటర్లను మ్యానిప్‌లేట్ చేయడం కుదరక పోవడంతో సదరు కాంట్రాక్టర్ డిజిటల్ మీటర్లు పాడైనట్లు చూపించి మాన్యువల్ మీటర్లను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు తీసుకున్నట్లు తెలిసింది. విజిలెన్స్ అధికారులు పట్టు విడవకుండా పూర్తి స్థాయిలో విచారణ చేపడితే ఇంకా ఎన్ని విషయాలు బయటకు వస్తాయోనని కార్మిక వర్గాల్లో చర్చ నడుస్తోంది.

మ్యాన్‌వేలోనే ఫోన్లు

ఓసీ-3లో జరుగుతున్న విచారణ విషయం బయటకు పొక్కకుండా కార్మికుల, మైనింగ్ అధికారుల ఫోన్లను మ్యాన్‌వేలోనే తీసుకున్నట్లు సమాచారం. గతంలో ఎన్నడూ లేని విధంగా మైనింగ్ అధికారుల ఫోన్లను తీసుకోవడంతో కార్మికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి

(7వ పేజీ తరువాయి)

జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ సీఎంఆర్‌లో జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరు సలో ఉంచేందుకు పాటుపడుతాని అన్నారు. మిల్లర్ల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ వరం గల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు తోట సంప త్‌కుమార్, జగన్‌రావు, ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తనిఖీ కేంద్రం పరిశీలన

(7వ పేజీ తరువాయి)

బి.రాంపతి బుధవారం పరిశీలించారు. చెక్ పోస్టు వద్ద ఏర్పాటు చేసిన రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వరి ధాన్యా నికి సంబంధించి అన్ని వాహనాలను నిరంతరం తనిఖీ చేయాలని, ధ్రువీకరణ పత్రాలు ఉంటేనే అనుమతించాలని ఆదే శించారు. అనుమతులు లేకుండా రాష్ట్రంలోకి ప్రవేశిస్తే తక్షణమే ఆ వాహనాలను సీజ్ చేయాలన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే సీఎంఆర్ బియ్యాన్ని, పీడీ ఎస్ బియ్యం వాహనాలను జప్తు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ వీరభద్రప్రసాద్ ఉన్నారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత



అక్షిత్‌కుమార్‌ను తల్లికి అప్పగిస్తున్న ఎస్సై అశోక్

మొగుళ్లపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం జరిగింది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మొగుళ్లపల్లిలో ఓ బాలుడు తిరుగుతుండగా అనుమానం వచ్చిన మంగళపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు ఆ బాలుడిని చేరదీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన పేరు మాటూరి అక్షిత్‌కుమార్ అని, తండ్రి పేరు విజయ్ అని తెలిపాడు. తమది పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామమని తెలిపాడని, జమ్మికుంట మండలంలోని విద్యోదయ హైస్కూల్‌లో చదువుకుంటున్నానని చెప్పాడు. హాస్టల్ నుంచి తప్పించుకుని వచ్చినట్లు తెలిపాడు. దీంతో ఏఎస్సై రత్నం బాలుడి తల్లికి సమాచారం అందించి క్షేమంగా అప్పగించారు.

హోరాహోరీగా జోనల్ క్రీడలు



విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్

ఏటూరునాగారం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ జోనల్ స్థాయి క్రీడలు హోరాహోరీగా ముగిశాయి. మండల కేంద్రంలోని కుమరంభీం మినీస్టేడియంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, చెస్, క్యారం, ఆర్చరీ, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ అండర్-14, అండర్-17 క్రీడలు జరిగిగాయ .మొత్తం 960 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మంగళవారం ప్రారంభమైన ఈ క్రీడలు బుధవారం సాయంత్రం ఉత్కంఠగా ముగిశాయి. ఫైనల్స్‌లో గెలుపొందిన జట్లకు ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) పోచం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏటీడీవో దేసిరాం, ఏటూరునాగారం ఏటీడీవో క్షేత్రయ్య, ఏసీఎం రవీందర్, డిప్యూటీ డీఈవో సారయ్య, ఏటూరునాగారం, భూపాలపల్లి స్పోర్ట్స్ అధికారి ఆదినారాయణ, ఎస్‌వో శ్యామలత, నారాయణ, ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలోని వివిధ గిరిజన బాల, బాలికల వసతి గృహాల పాఠశాల పీఈటీలు, పీజీహెచ్ఎంలు ఎం.నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్, డి.రేవతి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు వితరణ

కాటారం, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో భారీ ఎత్తున సీసీ కెమెరాల ఏర్పాటుకు పలు అసోసియేషన్లు, రాజకీయ పార్టీలు, సంస్థలు చేయూతను అందిస్తున్నాయి. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్ర వ్యాప్తంగా సీసీ కెమెరా లను ఏర్పాటు చేయాలని బుధవారం పలువురు ముందుకొచ్చారు. ఫెర్టిలైజర్స్, సీడ్స్ అసోసియేషన్ నాయకులు కాటారం సీఐ నాగార్జునరావుకు తమ వంతుగా రూ.లక్ష విరాళంగా అందించారు. ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు రూ.2 లక్షలు, బ్రిక్స్ అసోసియేషన్ నాయకులు రూ.33వేలు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య రూ.25వేలు, కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ రూ.21 వేలు అందించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నగ దును సీసీ కెమెరాల ఏర్పాటు కమిటీని ఏర్పాటు చేసి, దాని ఆధీనంలో ఉంచుతామని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సై అభినవ్, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కవ్వాల శేఖర్, ఉపాధ్యక్షులు అల్లాడి చంద్రమౌళి, కొత్త రాజేందర్, కోశాధికారి బచ్చు ప్రభాకర్, ప్ర చార కార్యదర్శి నిడిగొండ చెన్నకేశవ్ పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌కాలనీలో..

భూపాలపల్లి కృష్ణకాలనీ,(ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి మునిసి పాలిటీ పరిధిలోని జవహర్‌నగర్‌కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ ప్రారంభించారు. చాలా మంది సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారని తెలిపారు సీసీ కెమెరాల ప్రాముఖ్యత చాలా గొప్పదన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు దిశగా ప్రతి ఒక్కరూ ముందుకురావాలని కోరారు.